# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam No. 2-07**

Editor : **P.S.R. Sarma**
Associate Editors :
**R. Krishna Murthy, J. Narayana Murthy**

## CONTENTS

యోగ విషయము : ఉపన్యాసము ........................... 3
మన్నవ హనుమంతరావు గారి యోగానుభూతులు ...... 10
సాధన ..................................................... 16
ప్రోత్సాహము – విస్తరణ.................................. 20
List of Subscribers for 2007 .............................. 25
List of Life Members ......................................... 28
Appeal ............................................................ 29



C.V.V. (March).p65    Shreesai Graphics    Finals    1

## EDITORIAL

Master MBS గారి సెంటెనరిని పురస్కరించుకొని 2007, ఆగష్టు 28వ తేది మాస్టరు గారి జయంతి సందర్భముగా పిడుగురాళ్ల యోగా స్కూలులో సెంటినరి సావనీరును ఆవిష్కరించు ఉద్దేశ్యము గలదు. కనుక మాస్టరు ఎం.బి.యస్. పిడుగురాళ్ళ యోగ స్కూలు మరియు మాస్టరుగారు, యోగము ఈ విషయముల మీద వారి వారి అవగాహనల మేర వ్యాసములను పంపవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము. 2007 మే 31వ తేదిలోగా మాకు చేరునట్లు పంపమని యోగ మిత్రులకు విజ్ఞప్తి.

– ఎడిటరు

# యోగ విషయము : ఉపన్యాసము

**– వేటూరి ప్రభాకరశాస్త్రి**

(7-4-47 నాటి సాయంత్రము. ప్రార్థనానంతరము గురుదేవులు ప్రసంగించిన విషయమిది. ప్రసంగపాఠమును వ్రాసి పంపినవారు యోగమిత్రులు సింగరాజు సచ్చిదానందంగారు. అందుకొని, భద్రపరచి మా కందించినవారు యోగ మిత్రులు శ్రీ కొత్త వెంకటేశ్వరరావు గారు. వారికి మా కృతజ్ఞతలు. – సం॥)

కొన్నాళ్ళేదో నిశ్శబ్దంగానూ, కొన్నాళ్ళు బురుసు వెలిగినట్లు ఏవేవో భావాలు రేగి విడవడక మాట్లాడవలసినట్లుగానూ చేస్తూంటుంది నాలో ఏదో ప్రజ్ఞ. ఏది ఎట్లా ఉన్నా ఆ అనంతం నెమ్మదిగా ఉన్నట్లు తెలిస్తే చాలు. శ్రీలక్ష్మీ నారాయణగారి ఉత్తరానికి బదులు వ్రాద్దామనుకొంటే నాలోపలనంతా శూన్యంగా ఉన్నట్లు అమావాస్యాభి ముఖంగా ఉంది. నేను మాస్టరుగారి పుట్టినరోజు నాటికి కుంభ కోణము వెళ్లడమా? లేక 14వ తేదీ నాటికే వెళ్ళడమా? అనేది ఇంకా తేలలేదు.

ఈ యోగంలో చేరిన తర్వాత 10 ఏండ్లకుగాని ఈ వ్యక్తే 'ఆరిజన్' అనే నిర్ణయం నాకు కలుగదయ్యెను. ఏది సృష్టికి మూలమో అది 'సి.వి.వి.' అవునో కాదో అనే సందేహంతో కొట్టుకాడుతూ వుండేవాణ్ణి. ఈ పది యేండ్ల తర్వాత నాకు కల్గిన ఇక్కట్టు ప్రత్యేకంగా వివరిస్తాను. అప్పటి నా అనుభవములు చాలా విచిత్రమయినవి. అప్పటినుండే నాకు నాలోనుండి ఉద్బోధమనే ఊట ఊరసాగినది. ఏదైనా ప్రశ్నకు సమాధానము రావడము మొదలుపెట్టినది. ఎక్కడ నుండి సమాధానమూ, ఉద్బోధమూ ఉత్పత్తి యగుచున్నదో అక్కడికి వెళ్ళి



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 2

చూడకపోయినా, అక్కడ నుండి సమాధానము రావడమును గుర్తించగల్గినాను. ఆ అనుభవము ప్రారంభమైననాడు నా శరీరంలో చెలరేగిన భావాలు అంతా ఇంతా కాదు. ఆనాడు నా శరీరమంతా తేళ్ళు ఒలిచినట్లయినది. ఒళ్లంతా అదరిపోవడం, చెమటలు దిగ గారడం, ఒక రాత్రంతా మరణయాతన పడ్డట్లయిందినాకు.

అప్పుడు నాలో మూడు శక్తులున్నాయని గుర్తించగల్గినాను. బుద్ధిలో నుండి సమాధానము వస్తూన్నదనీ, మనస్సు సందేహపడుతూన్నదనీ, నా జీవాత్మ వీటినన్నిటినీ రిసీవ్ చేసుకోగల్గు తూందనీ తెలుసుకోగల్గినాను. నాలో ప్రశ్న, దానికి సమాధానము, రెంటినీ గ్రహించడం అనేమూడు విభాగములు తోచినవి.

మాస్టరంటే ఆయనా ఒక వ్యక్తే. ఆయనకూ కోపం మొదలగు కొన్ని వీక్నెస్ లుండినవి. ఒకప్పుడొక డిసైపులును చెంపకాయ వేసినారు. అక్కడితో అతడి రోగం కుదిరిందన్నారు. నాకూ అట్లాగే కోపం వస్తుంది కాని, ఆయనకు చెల్లినట్లుగా మనకు చెల్లదు. అయినా అట్టివారిని ఈశ్వరునిగా భావించడం ఎట్లాగా అనే సందేహం నన్ను బాధించింది, బాధించింది. నేనెఱిగినంతవఱకు బాహ్య మానవ లోకంలో లోకతంత్రంలో కొట్టుకాడుతూ కూడా, తన్ను తాను లోనికి గుర్తించుకొంటూ, తన లోట్లను దిద్దుకొంటూ మహోన్నతంగా జ్వలిస్తూ ఉన్న దివ్య వ్యక్తిగా గాంధిగారు కనబడుచున్నారు. వారూ ఇంకా పరతత్త్వమును చూడనేలేదంటూ చిక్కులతో ఉక్కిరిబిక్కిరి ఔతూ ఈశ్వర నిశ్చయం వీడకుండా నిరంతరాన్వేషణ జరుపుచున్నారు.

ఎక్కడైనా పరతత్త్వము చూడవలెనని నిరంతరము కొట్టుకుం టూన్న వారెవరైనా వుంటే వారికి ఆ తత్త్వము కనుపించవచ్చు.

అట్లా కనుపించే వ్యక్తే శ్రీ మాస్టరుగారని వారి నమ్మకము. ఒకనాడు వారు 'మీరికమీద నన్ను పోలి ఉండేటట్లు యత్నించండి' అనిరి. అప్పుడు నాకిట్లా తోచింది. వీరికీ వీక్నెస్‌లున్నవి గదా! ఈయన యిట్లా అంటున్నారేమా? అని. మఱొక సందర్భంలో నన్ను గూర్చి యిట్లా అన్నారు : "నన్ను డైరెక్టుగా తెలుసుకునేంటంత వఱకూ నన్ను గూర్చి ప్రాపగండా చేయడం వద్దు" అని. కాబట్టి వారిని గూర్చి నేనిప్పుడు మాట్లాడడం విరుద్ధంగా ఉంది కదూ!" దీనికి సమాధానం ఇప్పుడే లోపలినుండి "నన్ను తెలుసుకుంటేనే గాని" అన్న భావానికి ఆ తర్వాత 10 ఏండ్లకు వారే బ్రహ్మమని గుర్తించాను గదా! ఇప్పుడిదెందుకు విరుద్ధం అవుతుంది? ఎంతెంత వారిని తెలుసుకుంటున్నానో అంతంతే వారిని గూర్చి మాట్లాడుచున్నాను. వారే 'బ్రహ్మ' మనే నా నిశ్చయం, ఎవరికీ చలింపజేయరానిది. ఇక భయమేమి?

తర్వాత తర్వాత నే నర్థం చేసుకున్నదేమంటే, వారితో నేను భ్రమకరీట న్యాయంగా ఉండవలెనని. దానికర్థం ఆ పిక్చర్‌గానే కావాలనే ఫీలింగ్. అంటే ఆ పిక్చర్ కనుపడి ఈ పిక్చరు కనుపడకుండా పోవాలనని కాదు. ఒక దృష్టిలో చూస్తే ఆ పిక్చరు, ఇంకొక దృష్టితోచూస్తే ఈ పిక్చరూ చీట్లపేకలోని బొమ్మ మాదిరిగా ఉండాలని దాని కర్థము. ఆ అర్థము తెలిసిన తర్వాతనే పాలూ, పంచదారవలె వారూ, నేనూ కలసిపోవాలనని మరీ నిశ్చయించుకోవడము జరిగినది. ఈ భావం శ్లేషకవితా రచన, శ్లేష చిత్ర రచనలను పోలినది.

వీటికన్నింటికీ యీ ఆక్టివిటీని కల్గించే శక్తి ఆ మూడక్షరాల (సి.వి.వి.) స్మరణమే. ఆ పేరును తలచుకొనేటప్పటికే ఆ శక్తి ఆ తలచుకొనేవారి డిఫెక్టును తొలగిస్తూ రెక్టిఫై చేస్తూ ఉన్నది. అంతే



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 3

కాకుండా వారి ద్వారా ఎదుటివారిని కూడా రెక్టిఫై చేస్తుంది. ఆ కెపాసిటి అనేది వర్కు చేయకపోతే మీరే కాదు, నేను కూడా పై నిశ్చయంలో ఉండడం తటస్థించదు. ఇంతటి దివ్య తంత్రమునకూ 'కీ' తాళపుచెవి సి.వి.వి. అక్షరత్రయము. ఇది అదే కాకపోతే ఇంత పని చేయజాలదు.

మాస్టరంటే ఏమిటి? ఆ నామస్మరణముతోనే యిట్లా యాక్షన్ జరగడానికి కారణమేమిటని, ఎక్కడైనా యాక్షన్ కారణమేమిటని యోచనచేస్తే చెట్టు మొలుస్తూందనుకో. దాని కూకటి వేరేది? విత్తనంలో నుండి మొట్టమొదట భూమిలోకి దిగే వేరే కూకటి వేరు. మొదట క్రియేషన్ స్టార్టయిందంటే మట్టిలో నుండి చెట్టుకూ, చెట్టులో నుండి జంతువునకూ, జంతువు నుండి మానవునకూ మారుతూ ధాతు, వృక్ష, జంతు, మానవ వర్గములుగా డెవలప్ అవుతూ వచ్చినవి. ఈ ప్రకారంగా జీవాణువులు తమ వాంఛలను సాధించుకుంటూ డెవలప్ అవుతున్నది. ఈలా ధాతువర్గానికి యింకా పూర్వానికిపోతే నీళ్ళు, తేజస్సు, వాయువు, ఆకాశము అనే పంచభూతాలలో తక్కినవీ వస్తవి. ఆకాశ భూతమునకు పూర్వపుదే పరమాత్మ. దానికి కలిగిన స్పందనములో తొలి వేర్పాటయిన ఆటమే డెవలప్ అయి మానవ వర్గంలో మాస్టరుగా వచ్చిరి. జీవుడుగా వచ్చిన అణువే మాస్టరు. ఆ అణువు అనేకములుగా విడిపోయి అనేక జన్మలెత్తినవి. జంతు వర్గములో సింహముగా ఉండిన దాజీవాణువు. ఆ జన్మను వదలినప్పు డుత్పత్తి అయిన అనేకములగు జీవాణువులే ఇప్పటి జన్మమున వారిని చుట్టుకొని ఉన్నవి. కూకటివేరు నుండి వేరుపడిన వేళ్ళు అన్నీ తమ రస గ్రహణమునంతనూ కూకటి వేరు ద్వారానే చెట్టుకు అందజేస్తవి గదా! వారి ద్వారానే పరమార్థా విష్కరణము చేయసాగినవి.

తొలుదొల్త తన శరీరమునుండి వేఱయిన యీ అనంతములగు జీవాణువులనెల్ల కూడగట్టుకొని నిర్గుణమయిన తనపరమాత్మను సగుణముగా నామరూప క్రియాత్మకముగా వెలయించుకొనుటకు యీ పాటంతా పడుతూంది. బ్రహ్మము శబ్దబ్రహ్మమనీ అర్థబ్రహ్మమనీ రెండు విధములు. శబ్దబ్రహ్మము ఆదిలో 'ఓం' కారముగా పుట్టినది. దానిలోనుండి పదములూ భాషలూ వేదములూ ఉపనిషత్తులూ సర్వ విద్యలూ పుట్టినవనీ అనుకొంటున్నాము. శబ్ద బ్రహ్మమే అర్థబ్రహ్మము. వివర్తనము చెందినది. విశ్వసృష్టి జరిగినది. అంటే శబ్దార్థసృష్టి జరిగింది. వాగర్థములు పురాణ దంపతులని కాళిదాసన్నాడు. బాహ్యముగా ప్రపంచము విరివిచెందుతూవుంటే అంతరముగా దీనికి విరుద్ధముగా లోనికి వ్రేళ్లు క్రిందికి దిగబ్రాకినట్లు మానవ సంకల్పములు సృష్టిమూలమును గుర్తించుటకు లోలోనికి పోసాగినవి. సృష్టి మూలమును గుర్తించుటకు తొలుత యజ్ఞ యాగాదులు సాగినవి. వానిలో హింస ఉన్నదని దానిని మానేటందుకుగా బౌద్ధమతమూ జైనమతమూ వచ్చినవి. మానవుడై పుట్టడమే పాపమూలకమనీ గార్హస్థ్యమువల్ల సృష్టి పెరుగుతుంది. కాబట్టి అది తగదనీ సన్యాసము కావలెననీ బౌద్ధులనిరి. బౌద్ధ సన్యాస సంకల్పమే త్రిమతములవారూ కొంత మార్పులతో పరిగ్రహించినారు. ఆ మాటనేటప్పటికి సపరేషన్‌కు చోటిచ్చినట్లయినది. వెంటనే గార్హస్థ్యముంటేనే గాని రియలైజ్ చేయలేమని ఇంకో వ్యూ వర్క్ చేసినది. అనేకులు అనేక విధముల బ్రహ్మమును చూడవలెనని ఎటెమ్ట్ చేస్తూ వుంటే వాటి సారమంతా చెట్టులోని యితర వ్రేళ్ళ సారమంతా కూకటివేరు లోనికి పోయినట్లుగా ప్రధాన కుండలిని లోనికి పోయి



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 4

వచ్చినది. అట్లాగే అందటి ఎక్స్‌పీరియన్స్ యొక్క రిసల్ట్సును ఒక ప్రధాన వ్యక్తి పొందుతూండినది.

పరమార్థము లోకాంతరమున గాని పొందటానికి వీలులేదని కొందఱంటూ వచ్చినారు. ఉపనిషత్తులలో కొన్నింట కంటికగుపించిన వెలుగే బ్రహ్మమని ఉన్నది. ఘంటానాదమే నాదబ్రహ్మమని యున్నది. బ్రహ్మమును చూడమునకు ఇంకా మార్గములను భావించినారు. ఉపనిషత్తులలో అనేక విద్యలున్నవి. అవి అన్నీ పరమార్థమును తెలుసుకోవడానికే భిన్న భిన్న విధముల వెలసిన సాధనములు. ఇంకా హఠ, రాజ, మంత్ర, భక్తి, ధ్యాన, జ్ఞానయోగములని కొన్ని విధానములున్నవి. మంత్రయోగములో శాక్తేయులు మపంచకము కావలెనన్నారు. ఈ విధంగా ఎన్నో జన్మలు పోయినాయి. వాండ్లు పొందినవన్నీ రికార్డు చేయుబడి ఉన్నాయి. అందుకే మాస్టరుగారన్నారు. "ఇదివఱకెన్ని విధములగు మార్గముల సారమున్నదో దాన్నంతా పాదముక్రింద ఉంచుకొని ఈ లైన్ స్టార్ట్ అయినది" అని.

ఈ లైన్ నిశ్చయమేమిటంటే, ఎవరైనా (బ్రహ్మమును) ఈశ్వరుని చూచానంటే వాడూ ఈశ్వరుడుగా మారితేనేగాని అది నిశ్చయము గాదు. మొట్టమొదట దానిని చూచినవాడే కనపడే ఈశ్వరుడు.

అవతల ఆనందమయమగు స్థితి ఉన్నదనీ, దాన్ని పొందడము కోసము అనేకులు అనేక విధములుగా ఎటెంప్ట్ చేస్తూన్నాము. అంతరంగంగా జరిగే స్థితి అవుటర్‌గా తెలియాలి. ఎవరైనా ఒకరు అవుటర్‌గా రియలైజ్ చేయుగల్గితే బహిరంగంగా కూడా తెలిసేటట్లుండాలి. వాడు ప్రపంచమంతటినీ తనతోబాటు మార్చగల్గి

ఉంటాడు. ఈ విధంగా అంతా ఒకటే అనే అనుభవం కల్గితేగాని ఆ స్థితి పొందలేదు.

శుద్ధ ధర్మమండలమని ఒకటి ఉన్నది. దాన్ని అందుకోగల్గితే ఎల్ల దివ్యశక్తులను చూబడినవగును. ఆ స్థితిని ఈ దేశములోని హిమాలయ వాసులు ఋశ్యశృంగాదులు పొందినారని వినే బ్లావెడ్కీ ఇక్కడకు వచ్చి థియసాఫికలు సొసయిటీని స్థాపించినారు. ప్రపంచములోని అన్ని మతాల సారములనూ గుర్తించినారు. వారి రచనలు పరమ ప్రమాణంగా చదువతగినవని శ్రీ మాస్టరు గారు చెప్పినారు.

ఇన్నింటిలోనూ వారున్నారు. థియసాఫికల్ సొసయిటిలో మాస్టరును 'ఎం' అంటారు. వీరొకప్పుడు విక్రమార్కుడు. అది ఎట్లా తెలుసుకోవడము జరిగిందో తర్వాత చెపుతాను.

శుద్ధ సన్యాసిగా ఉండి ధర్మమండలమును చూడడము కుదురలేదు. థియసాఫికల్ సొసయిటీలో రెండూ రెండు విధాలుగా – ప్రకృతీ పురుషుడూ – వర్కు చేస్తూ ఉంటే అది రియలైజేషన్‌కు వీలుకాదనీ రెండూ ఒకటి కావాలనీ గుర్తించినారు. మాడమ్ బ్లావెడ్కీ చాలా దినాలు ఆయనదగ్గఱ హిమాలయాలలో అనేకములగు విషయములను తెలుసుకొన్నది. ఇద్దఱూ ఇప్పుడు భార్యాభర్తల యినారు. అట్లా అయిన తర్వాతనే యీ లైన్ 1910లో స్టార్ట్ అయింది. వారిద్దఱకీ మారేజ్ అయి వాళ్ళిద్దఱూ ఒకటి అయిన తర్వాతగాని రియలైజేషన్ కుదురలేదు.

రియలైజ్ చేసేటందుకు ఒక అణువు చాలదు. సెంటరులో నుండి (ఒక పాయింట్) స్టార్ట్ కావాలి. చుట్టూ సర్కంఫరెన్సు ఉండాలి. సెంటరు లేకుండా సర్కంఫరెన్సు ఏమీ చేయలేదు.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 5

ఆ మారేజీ అయిన పిదపటి సంగతి తర్వాత మాట్లాడుదాము.

ఏ ఫీలింగ్ మీద నేనిట్లా మాట్లాడుతున్నానో! ఆ మారేజీ అయిన తర్వాత ఆయన రియలైజు చేసిన సత్యమేమిటో తర్వాత :

("శ్రీ ప్రభాకర పరిశోధక మండలి" వారి సౌజన్యంతో. వారు ఇదివరలో ప్రకటించిన వాఙ్మయ యోగ పరిశోధన పత్రిక 'మణి మంజరి' నుండి సంగ్రహించబడినది. అనుమతించిన శ్రీ వేటూరి ఆనందమూర్తి గారికి కృతజ్ఞతాభివందనములు.)

## మన్నవ హనుమంతరావు గారి యోగానుభూతులు

మన్నవ హనుమంతరావు గారు ఒంగోలు మాస్టర్ గారి ఆంతరంగిక యోగ మిత్రులలో ఒకరు. వీరు గుంటూరు తెనాలి పట్టణములలో చాలాకాలము కో-ఆపరేటివ్ బాంకులో పనిచేసి 'రిటైర్' అయినారు. ఉద్యోగ విరమణ జరిగిన షుమారు 15/20 సంవత్సరముల తరువాత వీరు హైదరాబాద్‌లో, ఉద్యోగము చేయుచున్న తమ కుమారి వద్దకు చేరిరి. ఆ రోజులలో నాకు వీరితో పరిచయమయింది. అప్పుడప్పుడు ఆదివారములలో చిక్కడపల్లిలో ఉన్న వీరివద్దకు వెళ్లేవాడిని, వీరింటి ప్రక్కనే మరియొక మిత్రులు కోనంకి నరసింహం గారుండేవారు. ముగ్గురము కలిసి ప్రాక్టీస్ చేసుకొనే వాళ్లము. హనుమంతరావు గారికి, అనేక యోగానుభవములు కలిగేవి. వారొకసారి నాతో 'కృష్ణమూర్తీ! నా అనుభవములన్ని నీకు చెపుతాను. తరువాత తరువాత ఇలాంటి అనుభవాలే మరికొందరు యోగసాధకులకు కలుగవచ్చును. అప్పుడు వీనిని

సరిపోల్చుకొని, సరిచూచుకొనవచ్చును" నేను సరే అన్నాను. ఆ తరువాత నేను వెళ్లినపుడల్లా వారి అనుభూతులను వివరించేవారు. నేను ఇంటికి వచ్చిన తరువాత, వాటిని నా డైరీలో వ్రాసి ఉంచాను. వారి కోరిక మేర, ఇప్పుడు వారి అనుభవాలను సాధకులకు తెలియచేయాలనే సంకల్పముతో మన యోగ సమాచార పత్రికలో ప్రకటించవలసినదిగా శర్మగారికి వ్రాసి పంపినాను. ఇది ప్రథమ భాగము.

**రా॥ కృష్ణమూర్తి**

ఒకసారి మూర్ఛ వచ్చింది. క్రింద పడిపోయాను. దెబ్బ తగిలి గాయం అయింది. బాధపడుచున్నాను. సాయంత్రం 6-30 అయింది. లైట్ లేదు. సడెన్‌గా ఒక మెరుపులాంటి కాంతి, ఫ్లాష్‌లాగా గదిలో ప్రవేశించింది. తోక చుక్కలాగా ఉన్న ఆ కాంతిపుంజములో మాస్టర్ యం.యన్‌గారి తేజస్వరూపము గోచరమయింది. ఆ రూపము నడుము వరకు మాత్రమే ఉన్నది. వారు "ఈ రోజు నుండి మాస్టర్‌గారి గవర్నమెంట్ ప్రారంభం" అని చెప్పిరి.

2

ఒంగోలులో కాన్ఫరెన్స్ జరుగుచున్నది. ఆఫీసు పని ఎక్కువగా ఉండటం వల్ల పోలేకపోయాను. రాత్రికి ఒంగోలు చేరి ప్రేయర్ హాలులో నిద్రపోయాను. అనేక మాటలు వినిపించినవి. ఉదయం నిద్ర లేచిన తరువాత వాటిని నోట్ చేసుకున్నాను. తరువాత చూస్తే, ఆ మాటలన్ని, ఆ రోజు పగలు కాన్ఫరెన్స్‌లో యోగమిత్రులు చేసిన ప్రార్థనలే!

3

ఒంగోలు మాస్టర్‌గారు ఇక కొద్దిరోజులకు శరీరము చాలించపోతున్నారనగా జరిగిన సంగతి. ఒంగోలు వెళ్లి మాస్టర్‌గారిని



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 6

దర్శించాను. ఒకసారి వారి పాదాలను తాకి నమస్కరించవలెనని అనుమతి అడిగాను. వారంగీకరించారు. పాదాలను తాకపోయే సమయములో ఒక విషన్ కనబడింది. వారి శరీరము గాజుతో తయారయిన మాదిరిగా అతి సున్నితంగా ఉన్నది. తాకితే పగిలిపోతుందేమో అనేలాగున్నది. మాస్టర్‌గారు ఏమిటి ఆలస్యము అన్నారు. నాకు కలిగిన విషన్ వారిని తెలియచేయగా వారు నవ్వి "నీ వ్యవహారం ఎప్పుడు ఇంతే. నీకు వచ్చే అనుభూతులు అసామాన్యంగా, అపసవ్యంగా ఉంటాయి. అసలు విషయము అనగా తాను త్వరలో శరీరము చాలించపోతున్నాననే విషయం దాటవేశారు. ఆ తరువాత కొద్దిరోజులకే వారు శరీరము చాలించారు. నా కర్థమయిందేమంటే, వారి డెవలప్‌మెంట్ ఏ స్థితికి చేరిందంటే, వారి భౌతిక శరీరము, దానిని భరించలేని స్థితికి వచ్చింది అని.

4

కృష్ణమాచారి అనే వారు గుంటూరుకు చెందిన లాయరు నూతన యోగమును గురించి, విని కుంభకోణము వెళ్లారు. మాస్టర్ సి.వి.వి.గారు ఇంటి లోపల ఉన్నారు. ఇతని సంగతి అంతా తెలిసికొని మాస్టర్‌గారు, వీరికి ఇనిషియేషన్ ఇవ్వటానికి ఒక మీడియమును పంపారు కృష్ణమాచారి గారు. అంగీకరించలేదు. ముందు తన సందేహములను తీర్చుకొనిన, తరువాతనే యోగంలో చేరుతానన్నారు. మాస్టర్ గారిని ఇలా ప్రశ్నించారు. పది సంవత్సరములు ప్రాక్టీస్ చేసిన తరువాత ఏర్పడే శాశ్వతమైన నూతన శరీరము ఎట్లుంటుంది? అది భౌతికమా లేక మరొకటా? మాస్టర్‌గారు తన శరీరమును వ్రేలితో పొడిచి "ఈ శరీరానికే నేను శాశ్వతత్వము

చేకూర్చేది" అని అన్నారు. లాయరుగారు తెలివిగా ఇలా అన్నారు. అట్లయితే నేనిప్పుడే యోగంలో ఎందుకు చేరాలి? 10 సం॥ గడచిన తరువాత, మీరు చెప్పిన విషయము సత్యమని, రూఢి ఐన తరువాత, అప్పుడే చేరుతాను". మాస్టర్‌గారు "ఓహో అలాగా, మరి నీవు ఈ లోగా మరణిస్తే నీ గతి ఏమిటి? యోగంలో చేరే అవకాశము శాశ్వతంగా పోగొట్టుకుంటావు కదా? అన్నారు. కృష్ణమాచారి గారు తమ తప్పు తెలిసికొని, అప్పుడే యోగంలో చేరారు. వీరు మీడియముగా చేరినది 3.8.18న వీరి వరుస నంబరు 613. యోగంలో చేరిన తరువాత వీరు మిక్కిలి భక్తిశ్రద్ధలతో యోగం చేసేవారు. మాస్టర్‌గారి కరుణకు పాత్రులయ్యారు. ఒకసారి మాస్టర్‌గారు వీరికి వ్రాసిన లేఖలో "నాయనా! నీవు అన్ని కోర్సులు, ప్రార్థనలు ఆపివేయి. ఇంతవరకు నీవు చేసినవి చాలు. ఇక నీకేవి అవసరం లేదు. మిగతా వారు చేసే కోర్సులు ప్రార్థనల మూలంగా ఎంతగా లాభిస్తారో, ఆ ఫలితము నీకు లభిస్తుంది.

5

1966 నుండి ఇప్పటివరకు (1975) నిరంతరము మాస్టర్ సి.వి.వి.గారి ఇనిషియల్స్ నా కళ్లముందు దర్శనమిస్తున్నవి. కళ్లు మూసినా, తెరచినా ఇదే అనుభూతి. ఆగష్టు నాలుగు (మాస్టర్ గారి జన్మదినము) నుండి ఒక నూతనమైన అనుభవం కొనసాగుతున్నది. ప్రతిక్షణము మాస్టర్‌గారి ఎనర్జి (గ్రేస్) ధారాప్రవాహంగా పై నుండి నా శరీరములోనికి ప్రవేశిస్తున్నది. ఆ శక్తి తేలికైన ఆకుపచ్చరంగులో నుండి ఇలా క్రాస్ (+)గాని లేక జిగ్‌జాగ్ అనగా .... ఇలాగాని కనబడుచున్నది.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 7

7

కొద్దిరోజుల నుండి మాస్టర్ సి.వి.వి.గారి రూపము స్ఫుటంగా కనబడుచున్నది. ఒక్కొక్కసారి వారి రూపము ప్రక్కన సి.వి.వి. అనే అక్షరాలు కూడా కనబడుచున్నవి. ఒకసారి వారు కనబడినపుడు "స్వామీ? మా గురువుగారు మాస్టర్ యం.యన్‌గారు ప్రత్యక్షముగా నేను మిమ్ములను చూచియుండలేదు" అని మనసులో అనుకున్నాను. అప్పటి నుండి ఒక్కొక్కసారి సి.వి.వి.గారు ఒక్కొక్కసారి యం.యన్.గారు కనబడుచున్నారు.

8

ఒకసారి మూర్ఛ వచ్చింది. డాక్టర్ గారి దగ్గరకు తీసికొని పోయారు. క్షణకాలంలో ఎదురుగానున్న ఒకరి భౌతిక శరీరంలో అస్థిపంజరం కనబడింది. ఇంతలో ఒక వెలుగు ఆ కాంతిలో ఆ అస్థిపంజరంలో విశ్వంలోని భాగాలు కనబడినవి. చాలా భయమేసింది. ఇది వర్కింగా లేక ట్రిక్ వర్కా అని సందేహం కలిగింది. నాలోని మాస్టర్ ఇలా చెప్పారు. "గుర్తుంచుకో మాస్టర్ గారి శక్తి (ఖాళీ) యాటమిక్ ఎనర్జీ కంటే కూడ అధిక శక్తివంతమైనది.

9

ఈ అనుభవము నాకు పూర్ణ జాగ్రతావస్థలో జరిగింది. "నేను హయ్యర్ లెవెల్స్‌కు ఉద్ధరింపబడినాను. హయ్యర్ ప్లేన్స్ (లెవల్)లో చాలామంది యోగమిత్రులు మాస్టర్ సి.వి.వి., మాస్టర్ యం.యన్., యం.బి.యస్.గారు మరికొందరు కనబడినారు. వారి శరీరాలు ఆకాశం రంగులో నుండి కాంతివంతంగా మెరుస్తున్నవి.

10

ఆజ్ఞచక్రములో జ్యోతి. ఆ జ్యోతిలో మాస్టర్ గారి రూపము కనబడింది.

11

1922 మే 3వ తేదిన జరిగిన విషయము అప్పుడు నేను యోగంలో చేరలేదు. విద్యార్థి దశలోనున్నాను. ఒక వ్యక్తి కనబడి నేను పోతున్నాను. నేను పోతున్నాను అని చెప్పాడు. దానిని నేను పట్టించుకొనలేదు, నేను యోగంలో చేరటానికి ఒంగోలు వెళ్లినపుడు సి.వి.వి. గారి ఫోటోను, గురువు గారింట్లో చూచాను. ఆ రోజు నాకు కనబడిన వ్యక్తి ఈయనే అని గుర్తించాను. ఈయన ఎవరని మాస్టర్‌గారిని (ఒ.ఎం.)గారిని అడిగాను. వారు ఆయననే అడుగు అన్నారు. కళ్లు మూసుకొని "మహానుభవా మీరెవరు" అని ప్రార్థించాను. జవాబు లభించింది. నీవారోజున చూచింది నన్నే. ఈ క్షణం నుండి నీవు నా వాడివి. ఇంతకు ముందు కూడా నీవు నా రక్షణలోనే ఉన్నావు" అని.

12

ఒకసారి కుంభకోణం మాస్టర్‌గారు నా ఊపిరితిత్తులను గుండెను గట్టిగా అదిమి వేస్తున్నట్లు అనుభూతి కలిగింది. ఈ అనుభవము వరుసగా రెండు నెలలు కొనసాగింది. బాధ, వూపిరి సలపక పోవటం – ఈ బాధను నేనిక తట్టుకోలేనని అనిపించింది. ఒంగోలు వెళ్లి మాస్టర్‌గారి పాదాలపై సాష్టాంగిలపడ్డాను. నా గోడు విన్నవించుకొన్నాను. పరిస్థితిని చక్కదిద్దమని వేడుకున్నాను. ఆయన ఏమన్నారంటే "నాయనా! ఇది చాలా గొప్ప వర్కింగ్. ఇలాంటి అనుభవము ఏ కొద్దిమందికి మాత్రమే కలుగుతుంది. మాస్టర్‌గారు నిన్ను ఎన్నుకొని ఈ అనుభూతిని ప్రసాదిస్తుంటే మధ్యలో నేనెవరిని దానిని ఆపటానికి. నీవు ఉంటావో ఊడుతావో; ఏది యేమైనా నేను



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 8

మాత్రము ఇందులో జోక్యం చేసికొనను. ఈ బాధను భరించే శక్తి సామర్థ్యాలను ఈయమని, ఆయననే వేడుకో. ఈ యోగము సిద్ధించినపుడు, ఉండే మానవ రూపంలో ఊపిరితిత్తులు, గుండె ఇప్పుడున్న స్థానములో కాక సెంటరుకు జరగాలి" అని అన్నారు.

## సాధన

**Contd. from 6 - 06**

ఇది అంతయు జరుగుటకు సాధనయే మార్గము కాని ఇతరులను ప్రార్థించుట వలన జరుగదు. రోజూ మనము చేయు సాధనా క్రమమును ప్రార్థన అని సంబోధించుట మాని సాధన దాని ఆవశ్యకతను గురించి మాస్టర్ సి.వి.వి. గారు ఏర్పాటు చేసిన సాధనాక్రమమును అంకిత భావముతో అనుష్టింపవలయును. కాలమును చిరు కోరికలతోను, ప్రాపంచిక అద్భుతముల కోసమో, గొప్పల కోసమో వృధా చేయక పరిస్థితిని తెలుసుకొని తెలివిగా అనుష్టానము చేయగలందులకు గల సామర్థ్యము మన లోపలి నుండియే పొంది లక్ష్యసిద్ధిని పొందెదము గాక.

ప్లానిటరీ సిస్టమ్‌లో సన్ చుట్టూ గ్రహములు తిరుచుగున్నవి. గ్రహములు చుట్టూ ఉపగ్రహములు తిరుగుచున్నవి. అది సూర్యుడు కాని, గ్రహము కాని, ఉప గ్రహము కాని ప్రతి ఒక్కటి తన చుట్టూ తాను తిరుగుచూ సూర్యుని చుట్టూ తిరుగుచున్నవి. తన చుట్టూ తాను తిరుగుట వలన ఒక ఊహాజనిత ఇరుసు (యాక్సెస్) చుట్టూ తిరుగుచున్నట్లగును. ఈ ఊహాజనిత యాక్సెస్ అంతర్ దశలలో జీవట్యూబ్ ఉన్నది. ఆ విధముగా తిరుగుచూ తన ప్రతి అణువు యాక్సెస్ చుట్టూ 360 డిగ్రీలు తిరుగును. తన చుట్టూ తాను 360

డిగ్రీలు తిరుగుచూ సూర్యుని చుట్టూ 360 డిగ్రీలు తిరుగును. ఈ విధముగా తిరుగునప్పుడు సూర్యుని యాక్సెస్ (జీవట్యూబ్) భూమి యొక్క జీవశక్తిలోనికి ప్రవేశించును. అందువలన భూమి వాతావరణములు జీవశక్తి పెరుగును. భూమి యొక్క యాక్సెస్ జీవ ట్యూబ్ ఏటవాలుగా ఉండటము వలన సూర్యుని నుండి వచ్చు జీవశక్తి పూర్తిగా భూమి యొక్క జీవశక్తి పోటానికి లేకపోవుచున్నది.




పై బొమ్మలలో చూపిన విధముగా భూమి మీద ఉన్న మనిషి యొక్క యాక్సెస్ భూమి యాక్సెస్‌కు వర్టికల్‌గా ఉంటుంది. ఉదయము 6 గంటలప్పుడు, సాయంత్రం 6 గంటలప్పుడు సూర్యుని యాక్సెస్, భూమి యాక్సెస్ ఒక రేఖ యందు ఉండుట వలన హయ్యర్ పొటెన్షియల్ స్టేట్ అయిన సూర్యుని నుండి భూమి మీదకు ప్రాణా ప్రవహించును. ఆ విధముగా వచ్చిన ప్రాణాను మన యందు గల కాస్మిక్ ఫోర్సెస్ హారిజాంటల్‌గా రిసీవ్ చేసుకొనును. అందువలన మనలోని కాస్మిక్ ఫోర్సెస్ ఉత్తేజ పరచబడును. మనము సాధన ద్వారా ఆ ఫ్లో ను మనలో ప్రవహించునట్లుగా అనగా మనము మీడియంగా చేసుకొని మన సిస్టమ్‌ను ప్రక్షాళన చేసుకొనవలయును.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 9

ఉదయం 6 గంటలు, సాయంత్రం 6 గంటల సమయంలో గల గ్రహస్థితులను బట్టి ఆయా సమయములలో జనరల్ ప్రాక్టీస్ చేసుకొనవలయునని నిర్ణయించిరి.

మధ్యాహ్నము 12 గంటల సమయము, రాత్రి 12 గంటల సమయములలో భూమి మీద గల మానవుని యాక్సెస్, సూర్యుని యాక్సెస్ ఒకే రేఖలోనికి వచ్చుట వలన మనలో గల జీవ ట్యూబ్‌లో గల మెమరీ సూర్యుని జీవశక్తితో ఉత్తేజపడి మన సిస్టమ్‌లో గల మెమరీ నుండి ప్రకంపనముల దారుఢ్యము పెరిగి వెర్టికల్ ఫ్లో మెమరీ నుండి శరీరము అంచుల వరకు వచ్చి మనము ఉచ్చరించు నామము వలన ప్రక్షాళన కార్యక్రమము జరుగును. అందువలన జనరల్ ప్రాక్టీస్ మరియు మెరీడియన్ ప్రాక్టీస్ రెండు కూడా మన సాధనకు అవసరము.

మన యోగ లైనులో సాధన మూడు దశలు కలిగినది.

1. కాస్మాస్ లేక యానివర్సుకు ప్రస్తుతము ఉన్న బుద్ధిక్ లెవల్ వరకు గల జీవట్యూబ్‌ను అన్ని లెవల్సు వరకు ఏర్పడునట్లు చేసి కాస్మిక్ ప్రోగ్రామ్ ప్రకారము మానవుని గాసియస్ రూపములో గల పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేయుటకు అనుకూలముగా మలచుట. దీని నిమిత్తం కాస్మాస్ యొక్క జీవ ట్యూబ్‌ను శిఖరాగ్రము వరకు పెంచి ఒలిడియర్‌గా అనగా హయ్యర్ లెవల్ ప్రాణ క్రిందకు ప్రవహించుటకు అడ్డు లేకుండా ఉండునట్లు (పెర్మియబుల్)గా తయారు చేయుట. ప్రతి గ్రహము తన యొక్క లోపలికి గల గమనిక శక్తి (కాన్షస్)ని లోపల గల అన్ని కోశముల వరకు చొచ్చుకొనిపోగలందులకు సహకరించుట.

2. ప్రతి ఒక్క సాధకుడు సాధన ద్వారా ధాతుకళ మొదలు నుండి చివరి వరకు కాస్మిక్ లైఫ్ ఫోర్సెస్ ప్రమేయము నుండి స్వతంత్రమును పొందుట.

3. ప్రతి సాధకుడు తన యొక్క లైఫ్ ఫోర్సెస్‌ను వన్ లెవల్ వరకు ఎదగనిచ్చి వన్ లెవల్‌ను ప్లెంటీ ప్రాణా లెవల్స్ అయిన తనకు గల హయ్యర్ గ్రేడ్ గాగల ప్రతి వన్ పాయింట్‌తో అనుసంధానము సంపాదించి స్వతంత్రముగా స్వనిర్మిత స్వశరీరముతో ఏ గ్రేడు కాస్మాస్‌కు అయినను వెళ్ళగల స్థితిని పొందుట.

పైన తెలిపిన మూడింటిలో మొదటి కార్యక్రమమును మాస్టర్ సి.వి.వి. గారు పూర్తిచేసిరి. మిగిలిన రెండు కార్యక్రమములు తప్పని సరిగా ప్రతి సాధకుడు సాధించుకొనవలసినవియే. దీని నిమిత్తం మాస్టర్ సి.వి.వి.గారు చాలా విపులముగా గల పద్ధతిని ఇచ్చియున్నారు.

దీని నిమిత్తం ఒక ప్రాసెస్‌ను సాధన చేయమనినారు.

ప్రాసెస్ : "మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్
మాస్టర్స్ ఎడ్జస్టుమెంట్"

"Ring spring latent division decrease dimension point productions process program type process of throws".

మాస్టరు గారు ఇచ్చిన ప్రతి నేమ్‌ను డిప్ అంటారు. అనగా మనము ఏ ఫోర్సుల యొక్క సముదాయమును లోపలికి తీసుకొని పోవలయునో దానిని 'డిప్' అంటారు. 'డిప్' అనగా ఒక ప్రోగ్రామ్ ఆ ప్రోగ్రామ్ ద్వారా కొన్ని ఫోర్సుల సముదాయమును లోపలి శరీర కోశములలో గల అదే ఫోర్సుల ఘనీభవించిన స్థితుల వరకు తీసుకొని



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 10

వెళ్ళి అక్కడ గుప్తముగా ఉన్న భాగములను ఒక రింగ్ మాదిరి స్ప్రింగ్‌గా తయారు చేసి, దాని యొక్క పూర్తి స్థితిని పాయింట్ లెవల్ వరకు తగ్గునట్లుగా చేయుటకు ఆ పైన దానిని అక్కడి నుండి బయటకు నెట్టివేయుటకు ఒక నేమ్‌ను ఉచ్చరించటము ఆ తరువాత ప్రాసెస్ చేయటం అవసరం. ఈ విధముగా ఒక ఫోర్సుల సముదాయమును పాయింట్ లెవల్‌కు తగ్గించి అది ఉన్న స్థానము నుండి తీసివేయటంను వర్కింగ్ అంటాము. ఆ వర్కింగ్ జరుగునప్పుడు మన అంతర్ కోశములలో ఫోర్సుల వత్తిడుల వలన వేడి జనించును. ఆ విధముగా జరుగుచున్న ఒక విధమయిన ఫీలింగును కూడా మనము గమనించగలము. ఒక సూక్ష్మగ్రాహి అయిన సాధకుడు ఈ వర్కింగు ఏ లెవలు నందు జరుగుచున్నదో కూడా గమనించగలడు. కాబట్టి మనము మన పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్ కరుడుగట్టిన, కరుడుకట్టవలసి అన్ని ఫోర్సులను వాని వాని పనులను పూర్తిచేసి మన గాసియస్ ఫారమ్‌లో గల పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్ కర్మలను తొలగించుట అనునది మన యోగా లైను యొక్క ప్రత్యేకత.

**యోగస్కూల్, ఒంగోలు, ది.25-8-32**

## ప్రోత్సాహము - విస్తరణ

**(Encouragement - Expand)**

అణువునకు ఆంతరిక జ్ఞానమున్నది (Involved Knowledge). ఈ జ్ఞానమును తనలో ఇముడ్చుకొని ఉండుటకంటే, బయటికి నెట్టివేయుట సులభము. సృష్టి ప్రారంభమునకు లేక పరిణామము మొదలగుటకు ఇదే కారణము. సృష్టికి మూలము

విశుద్ధ ప్రేమ (ప్యూర్ లవ్). ఇది, అణువు తాను లొంగిపోవుట (yielding) వలన జరుగును. యోగ పరిభాషలో దీనిని "శ్వాన్ ష్రింకింగ్" (హంస కుంచించుకొనిపోవుట) అందురు. ఈ రకమైన స్థితి కొంతకాలము వరకే పరిమితము. ఈ స్థితిని నిరుత్సాహ స్థితి. (Discouragement) అనవచ్చును. ప్యూర్ యాటం (పరిశుద్ధ అణువు) ఆదిలో బయలుదేరినపుడు, అది ఉత్సాహస్థితి. నిరుత్సాహ స్థితిలోనున్న అణువు తిరిగి తాను బయలుదేరిన స్థానమునకు వెళ్లాలని, ఉత్సాహము నింపుకోవాలని కోరుకొని వెనుకకు ప్రయాణించటానికి ప్రయత్నిస్తుంది. కాని అదే మార్గములో ఇతర అణువులు పైనుండి క్రిందికి దిగి వస్తున్నందున, వెనుకకు పోలేక అడ్డముగా ప్రయాణించి నిలువుగా పైకిపోయి తాను బయలుదేరిన స్థానమునకు సమానమైన, లెవెల్‌కు చేరును. అనగా ప్రథమ అణువు క్రిందికి ఎంత దూరము దిగినదో అంతదూరము ఆ మార్గమునకు సమాంతరముగా ప్రయాణించి పైకి చేరినది. ఈ విధంగా పైకి తేవటం అనేది 84 సార్లు (స్థితులు) జరిగినది. ఈ నిలువు మార్గములో ప్రథమ స్థితి (1st raising) అన్నింటికంటే పైన ఉండగా, చివర స్టేజి అన్నింటికంటే దిగువన ఉన్నది. అప్పుడది అడ్డముగా (హారిజాంటల్‌గా) పరిణామము (ఇవొల్యూషన్) కొరకు పయనించినది. మొదట బయలుదేరిన అణువు నిలువు మార్గములో అన్నింటికంటే పైన చేరిన దానిని యం.టి.ఏ. అందురు.

గమనిక - యోగ సిద్ధాంతములో ఇది చాలా ముఖ్యమైన విషయము. దీని వివరణ 30-8-31 తేదీన చెప్పబడినది.



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 11




A అనే స్థానము నుండి ప్యూర్ యాటమ్స్ (పరిశుద్ధ అణువులు M అనే స్థానమునకు వచ్చి అక్కడ రిటార్ట్ అయి (వెనుదిరిగి) యం.టి.ఏ. అనే 84 లెవెల్స్ గల బ్రహ్మాండముగా నిల్చున్నది. అదే విధముగా 'M' స్థానము నుండి అడ్డముగా 4 కుండలినులు ఏర్పడుచున్నవి. ఆ చివర కుండలినిలో చూపబడిన చతురస్రమే ఒక మహా విరాట్. విశ్వములో ఇంతవరకు జరిగిన పని (సృష్టి) అంతయు ఒక లంబకోణ పరిమితిలో జరిగినది. అనగా ఒక క్వార్టర్ లేక నాల్గవ భాగములో మాత్రమే జరిగినది. బ్రహ్మాండము లేక విశ్వమును ఒక వృత్తాకారముగ ఊహించుకొని దానిని నాల్గుభాగములుగా విభజించినపుడు, నాల్గు లంబకోణములు కలియు బిందువును 'కాస్మాస్' అని అందురు. ప్రస్తుత సృష్టిని, పరిణామమును నిర్దేశించుచున్న అత్యున్నత బిందువు (కేంద్రము) యం.టి.ఏ. అపరిమితము (అనంతము) నుండి తీసికొని వచ్చుటకు యం.టి.ఏ.కు కూడ అధికారము లేదు. 'ఆల్‌బిట్' అనగా దాటి వచ్చుటకు వీలు కానిది అనగా దాటుటకు వీలుకాని అవరోధము అని అర్థము. యం.టి.ఏ.కు అత్యధికమైన అనుభవజ్ఞానము

(వెనుకటి బ్రహ్మాండము లేక విశ్వమును గురించిన జ్ఞానము) ఉన్నది. (కాని ప్రస్తుత బ్రహ్మాండమును గురించిన జ్ఞానము లేదు. బ్రహ్మాండములను వృత్తములలో సూచించిన ఎడల, మూడవ నాల్గవ బ్రహ్మాండములకు మధ్యగల స్పర్శ బిందువును 'మేజర్ ట్రిపుల్ లేక కె.3 అందురు. డిప్లమా పాయింట్ అనునది 'ఆల్‌బిట్'లోనున్నది.

యం.టి.ఏ., సి.వి.వి.గారి మధ్య జరిగిన సంభాషణ సారాంశము.

**యం.టి.ఏ. :** ప్రాక్టీస్ (యోగము) ప్రారంభమైన దాది 'ఆల్‌బిట్' స్థానము నా కొరకు అన్ని సౌకర్యములతో, ఆనందానుభూతి కొరకు, సృష్టింపబడినది. ఇప్పుడు 'నీకు (సి.వి.వి. గారికి) ఇది శాశ్వతముగా కేటాయించబడినది. భూమికి విద్యుచ్ఛక్తి వినియోగములో మాదిరి 74 కనెక్షనులు ఇవ్వబడును. స్విచ్ వేయగనే, దానికి సంబంధించిన రూపము ఆల్‌బిట్ లెవెల్‌కు ఉద్ధరింపబడును (Raised) (పైకి లేవనెత్తబడును)? "స్పేస్ (ఆకాశము) లో నీకు ఏ విధమైన తేడా ఉండదు. (పరిమితులు లేవు). ఈ స్థానము (ఆల్‌బిట్)లో నీకు అన్ని వసతులు ఉండి నీ ఇష్టము వచ్చినపుడు లేక ఎక్కడైనా నీ అవసరముండి నీవు రావలెనని కోరబడినపుడు, రావటానికి పోవటానికి అనువుగా నుండును.






C.V.V. (March).p65 Shreesai Graphics Finals 12

ఇదివరలో చెప్పబడినట్లు మూడు నాల్గు వృత్తముల మధ్యగల స్పర్శ బిందువును మేజర్ ట్రిపుల్ లేక కె3 అందురు.

చిత్ర వివరణ : 'S' యస్ అనే స్థానము నుండి 1st యాటం (ప్రథమ అణువు అనగా తృప్తి లేక కోరికలు లేనిది) నిట్టనిలువుగా క్రిందికి ప్రొలాంగ్ అయినది. కొంతవరకు (D వరకు) వచ్చిన తరువాత ఇంకను వెళ్లుటకు ఇష్టము లేక తిరిగి బయలుదేరిన స్థానమునకు వెళ్లదలచి వెనుకకు బయలుదేరి తాను వచ్చిన మార్గములో సగము వరకు (C) అనగా సెంటరు వరకు వెళ్లునప్పటికి తన వంటి యాటమ్స్ (అణువులు) అనేకములు బయలుదేరి మొదట తాను క్రిందికి వచ్చిన మార్గములో వచ్చుచున్నందున, పైకి పోలేక లంబకోణముగా (హారిజాంటలుగా) అడ్డముగా కొంతవరకు పోయి అచటినుండి ఒరిజినల్ స్టార్టింగ్ లెవెల్ (S అను స్థానమునకు సమమైన) చేరినది. ఇలా చేరిన స్థానమునకు యం.టి.ఏ. అని పేరు.

యం.టి.ఏ. పొజిషన్ ఆక్రమించిన మొట్టమొదటి అణువు, అనంతానికి పరిమితికి మధ్యగల స్పర్శ బిందువు. S నుండి బయలుదేరిన ప్రథమ అణువునకు ఆంతరిక జ్ఞానము (Involved Knowledge) మాత్రమే కలదు. యం.టి.ఏ స్థితిలో అదే అణువు ఆంతరిక జ్ఞానము, అనుభవజ్ఞానము కూడ కలిగియున్నది. ఇదే ప్రస్తుత సృష్టిని నడుపుచున్నది. పరిణామమును, విధి విధానము ననుసరించి మార్గ నిర్దేశము చేయుచున్నది. అనంతము నుండి దేనినైనా బయటికి తీసికొని వచ్చు శక్తి దానికి లేదు. అందువలననే పరబ్రహ్మము భూమిపై జన్మ తీసికొని తన మహా ఆత్మను (Higher

self) యం.టి.ఏ. వద్ద నుంచి అనంతానికి భూమికి కనెక్షన్ ఏర్పాటు చేసియున్నారు మరియు ఆల్‌బిట్ అను ప్రదేశమును సృష్టించి దానికి ఒకరిని ఏర్పాటు చేసి నూతన సృష్టి కార్యక్రమమునకు కావలసిన ఆవశ్యకములన్నింటిని అక్కడ నిలువ ఉంచి, అవసరమును బట్టి ఎప్పటికప్పుడు తగిన శక్తులను విడుదల చేయటం జరుగుతుంది. ఒక రకంగా మాస్టర్‌గారి స్థానము అదే. ఇప్పుడాయన అక్కడే ఉన్నాడని అనుకుంటున్నాను. మానవుని శరీరంలో కూడా ఆల్‌బిట్ ఉన్నది.

ప్రథమ అణువు తరువాత వచ్చిన అణువు (ఇదే చివరిది) ఇదే మార్గంలో పయనించి పైకి పోవు మార్గములో ప్రథమ అణువు ఆక్రమించి యున్నందున, పైకి పోలేక హారిజాంటల్‌గా (అడ్డముగా)నే సాగిపోయి మూడు క్షేత్రముల (కుండలినుల) అనుభవమును గడించి వీనిని మూడు పొరలుగా ఏర్పాటు చేసికొనినది. ఈ స్థితిలో దానిని మేజర్ ట్రిపుల్ (కె3) అందురు. ఇది ప్రస్తుతము నాల్గవ బ్రహ్మాండములోని సృష్టిని నడుపుచున్నది.

## LIST OF SUBSCRIBERS FOR 2007

1. Smt. T. Suryaprabha, Kakinada
2. Smt. V. Lalitha, Hyderabad
3. Smt. M. Vijayalakshmi, Hyderabad
4. Smt. M. Lakshmi, Hyderabad
5. Smt. D. Sundaramma, Guntur
6. Smt. Ch. Vijayalakshmi, Karampudi
7. Sri S.M. Ramakrishna, Thirupathi
8. Sri R. Sambasiva Rao, Vijayawada



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 13

9. Sri Ch.Nagalingachari, Guntur
10. Sri K. Sathananda Sarma, Vijayawada
11. Sri T.S.Sastry, Hyderabad
12. Sri S. Kalavardhan, Guntur
13. Sri P.V.N. Sivaprasad, Guntur
14. Sri E. Ramamohan Rao, Vadlamudi
15. Sri S.V.S.S.N. Prasad, Bibinagar
16. Sri K. Ratnakara Rao, Guntur
17. Sri G.V. Sambasiva Rao, Hyderabad
18. Sri B.N. Satyanarayana, Vijayawada
19. Sri M. Balasubhramanyam - 2, Ongole
20. Sri M. Ramakrishna, Ongole
21. Sri B. Sivanagaraju, Mumbai
22. Sri M.V.Nagaraju, Bangalore
23. Sri A. Vijayababu, Ghatakeswer
24. Sri R.K.Murthy, Secunderabad
25. Sri D. Srinivasa Rao, Secunderabad
26. Sri D. Raghavendra Prasad, Secunderabad
27. Sri A. Gopala Krishna, Secunderabad
28. Sri M.V. Nagaraju, Secunderabad
29. Sri E. Yadaiah, Secunderabad
30. Sri T. Damodar, Secunderabad
31. Sri G. Durgaprasad, Secunderabad
32. Sri V. Bharadwaj, Secunderabad
33. Sri N. Vijayakumar, Tenali
34. Sri T. Kannappan, Chittoor
35. Sri Ch. Ramachandrappa, Ananthapuram
36. Sri C. Vedirajachary, Kanikal.
37. Sri Maruthi Raju, Cherlopalli
38. Sri Erry Swamy, Cherlopalli

39. Sri S. Baswaraj, Yelal
40. Sri Y.N.S. Choudary, U.P. South
41. Sri N.R.K.Rao, Jupudi
42. Miss V. Vimalamma, Hyderabad
43. Sri P. Gopala Krishna, Kakinada
44. Sri C. Janaki Ramaiah,Thirupathi
45. Sri B.V. Krishna Rao, Tenali
46. Dr. Sri N. Sivakumar, Tenali
47. Sri C.S.R. Anjaneyulu, Polavaram
48. Sri O. Rejappa, Ananthapuram
49. Sri S.V. Nayudu, Ananthapuram
50. Sri M.S. Rama Mohan Rao, Guntur
51. Sri S.V.S. Naidu, Guntur
52. Sri P. Srinivas, Guntur
53. Sri K. Siva Kumar, Guntur
54. Sri P. Kondaiah, Guntur
55. Sri S. Sambasiva Rao, Guntur
56. Sri K. Satyanarayana Murthy, Guntur
57. Sri T. Krishna Kumar Babu, Guntur
58. Sri P. Venkaiah, Guntur
59. Sri M. Paul Prasad Rao, Guntur
60. Sri V. Chandrasekhar Prasad, Guntur
61. Smt. G. Subba Lakshmi, Guntur
62. Sri P.V. Narasimha Rao, Guntur
63. Jahnavi, Guntur
64. Sri T. Rajkumar, Guntur
65. Sri T.V.S. Prasad, Guntur
66. Sri K. Rama Brahmam, Guntur
67. Sri Kollipara Venkateswara Rao, Guntur
68. Sri N. Narahari, Guntur



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 14

69. Sri K. Venkata Sambaiah, Guntur
70. Sri K. Nageswara Rao, Guntur
71. Sri K. Siva Kumar, Guntur
72. Sri K. Venkateswara Rao, Guntur
73. Sri Challapalli Sreenivasa Rao, Guntur
74. Sri M. Rama Murthy, Guntur
75. Sri K. Durga Rao, Guntur
76. Sri P. Vudaya Kumar, Guntur
77. Sk. Mastan Vali, Guntur
78. Sri K. Srirammurthy, Guntur
79. Sri P. Rajani Chand, Guntur

## LIST OF LIFE MEMBERS

1. Sri C. Satyanarayana, Chennai
2. Sri K. Gandhiraj, Chennai
3. Sri P.V. Ramana Rao, Hyderabad
4. Smt. Ch. Vijaya Kumari, Hyderabad
5. Sri J.S. Adinarayana, Kalyanadurgam
6. Sri R.S.P. Sastry, Hyderabad
7. Sri N. Vidyasagar, Nandyala
8. Sri B.Venkataramana Sastry, Ananthapuram
9. Sri K.S.Dinakaran, Chennai
10. Sri K. Gopi Krishna, Ananthapuram
11. Sri Ch. Venkateswara Rao, Ongole
12. Sri S. Thriupathacharyulu, Mogullapalli
13. Sri S. Appaiah Bhatt, Havinigada Halli
14. Sri T. Ramesh Babu, Kollur
15. Sri B. Veeraiah, Koppole
16. Sri J.M. Ramachandran, Kurnool
17. Sri P. Srinivasa Rao, Guntur
18. Smt. Vijayalakshmi Damodar, Secunderabad
19. Smt. K. Lakshmi, Guntur

20. Sri N. Thrimurthulu, Jyothinagar,
21. Sri R. Satyamurthy, Bellery
22. Sri T. Madanamohan Rao, Jyothinagar
23. Sri Aki Ramakrishnaiah, Piduguralla
24. Sri P.V.N. Dinakar Rao, Kareemnagar
25. Sri A. Ramanjaneyulu, Kurnool
26. Sri R. Divyamohan, Hyderabad
27. Sri J. Satyanarayana Raju, Guntur
28. Sri B. Sivalal, Ramagundam
29. Sri A. Srinivas, Bangalore
30. Universal Yoga Friends Society, Hyderabad
31. Sri C. Chakrapani, Jyothinagar
32. Sri T. Rajaiah, Godavari Khani
33. Smt. A. Jamuna, Hyderabad
34. Sri A. Subhramanyam, Vijayawada
35. Sri M.G.K. Prasad, Hyderabad
36. Sri P. Sudersana Reddy, Hyderabad
37. Sri D.S.Govindarajulu, Hyderabad
38. Sri K. Bala Subhramanyam, Kakinada
39. Sri R.A. Dayanand, Hyderabad
40. Sri J. Hari Prasad, Hyderabad
41. Sri K. Sitharamaiah, Guntur
42. Sri G.L. Narayana, Sathenapalli
43. Sri A.A. Rama Sarma, Narasaraopet

## APPEAL

### CORPUS FUND FOR YOGA JOURNAL

### యోగా జర్నలు మూలనిధికి విరాళములకై విజ్ఞప్తి

యోగా జర్నలు మనుగడకు మూలనిధికై విరాళములను అభ్యర్థించు విషయము మీరెరుగనిది కాదు. ఇంతవరకు



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 15

విరాళములిచ్చిన దాతల వివరములు ఈ విధముగా నున్నవి. ఈ విరాళముల నెలసరి ఆదాయముతో జర్నలు ప్రచురణ కొనసాగించవలెనని సంకల్పము. జర్నలు ప్రచురణ ఆగిన మీరిచ్చిన విరాళము తిరిగి మీకు ఇవ్వబడును. ఎవరు మీకు తిరిగి ఆ ధనమును చెల్లించగలరో తెలియచేస్తూ మీకు విరాళము రశీదు తరువాత పంపబడును. మీ అందరి సహకారముతో మా లక్ష్యమును నెరవేర్చమని మాస్టరు గారిని ప్రార్థిస్తున్నాము.

1. Miss V. Vimala, Hyderabad, రూ. 400-00
2. Miss Dr. Kalyani, Vijayawada, రూ. 1,116-00
3. Sri P.V.D. Guptha, Guntur, రూ. 20,000-00
4. Sri Aki Ramakrishnaiah, Piduguralla, రూ. 1,000-00
5. Sri K. Rangacharyulu, Guntur, రూ. 5,000-00
6. Smt. A. Umasumedha, Hyderabad, రూ. 1,116-00
7. Sri Ch. Satyanarayana, Khammam, రూ. 1,000-00
8. Sri P. Bhavannarayana, Khammam, రూ. 500-00

9. Sri S. Kalavardhan, Guntur, రూ.5,000-00
10. Sri P. Subha Rao, Kavali, రూ.1,000-00
11. Sri D. Srinivasa Rao and Friends, C/o. R.K. Murthy, Hyderabad, రూ.3,000-00
12. Sri P. Sudarshana Reddy, Hyderabad, రూ.500-00
13. Sri N. Hanumantha Rao, Hyderabad, రూ.1,116-00
14. Sri Challapalli Srinivasa Rao, Guntur, రూ.500-00
15. Sri K.V. Sambaiah, Guntur, రూ.500-00
16. Sri K. Balasubramanyam, Vijayawada, రూ.1,000-00
17. Sri R. Sambasiva Rao, Vijayawada, రూ.1,000-00
18. Smt. K. Parvathi, W/o. K.L.Reddy, Vijayawada, రూ.1,010-00
19. Sri S.V. Subbaiah, Guntur, రూ.5,000-00
20. Sri V. Chandramouleswara Rao, Khammam, రూ.1,000-00



C.V.V. (March).p65 Shreesai Graphics Finals 16

21. Sri P. Durga Prasad, Jujhavaram, రూ.3,000-00
22. Sri P.V. Narasimha Rao, Guntur, రూ.500-00
23. Sri D. Nageswara Rao, Hyderabad. C/o. Sri P.V. Narasimha Rao, Guntur, రూ.500-00
24. Sri G.V.S. Reddy, S/o. G.V.Reddy, VJA, రూ.5,000-00
25. Smt. D. Sundaramma, Guntur, రూ.400-00
26. Sri P.Kedareswara Rao, Guntur, రూ.2,500-00
27. కొందరు అజ్ఞాత యోగమిత్రులు, రూ.48,804-00
28. Sri J. Narayana Murthy, Piduguralla, రూ. 5000-00
29. Smt. M. Lakshmi, Hyderabad, రూ. 1,000-00
30. శ్రీమతి చల్లపల్లి లలిత, W/o. సి.యస్.యన్.మూర్తి, పండరిపురం, గుంటూరు. రూ. 2,000-00
31. Y.Anand, New Delhi. Rs.500-00.